విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 04 జనవరి 2025 8 పేజీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం

క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎం

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అలాగే నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, కార్యదర్శి కె.చిరంజీవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితో పలు సమస్యలు గురించి విన్నవించగా త్వరలో మీ సమస్యలు తీరుస్తానని తెలిపారు. అలాగే చీఫ్ సెక్రటరీని కలిసి శుభాకాంక్షలు తెలిపి సభ్యుల సమస్యలపై విన్నవించారు. అందులో ప్రధానంగా కొత్త వాహనము కొనుగోలు గురించి, ఉన్న వాహనాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా అవుట్ సోర్స్ డ్రైవర్లకు జీతాలు సరిపోలేదని, చాలీ చాలని జీతాలతో కుటుంబాలు సతమతమవుతున్నాయని, వారిని తక్షణమే రెగ్యులర్ బేసిక్ ఇచ్చి వారి మిగతా 2 లో

స్కీమ్ వర్కర్ల సమస్యలపై ధర్నా జయప్రదం చేయండి

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్కీమ్ వర్కర్ల సమస్యలపై ఈ నెల 7వ తేదీన గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వెలుగూరి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కాక నేటికీ సరైన జీతభత్యాలు అందక, రాజకీయ వేధింపులకు గురవుతూ వారి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 7న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని జాతీయ సమితి పిలుపులో భాగంగా గుంటూరు జిల్లాలో పెద్దఎత్తున నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని, డిమాండ్ చేస్తూ నవంబర్ 26 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నాయకులు జగ్జీత్ సింగ్ దలేవాల్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని, వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసేటువంటి మూడు నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున రైతులు, కార్మికులు సంయుక్తంగా పోరాటానికి సిద్ధమవుతారని వారు తెలిపారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ ఈ నెల 19న ఆటో కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆటో కార్మికుల గుంటూరు జిల్లా మహాసభలు నగరంలోని మల్లయ్యలింగంభవన్‌లో ఉదయం 10 గంటలకు పెద్దఎత్తున జరగబోతున్నాయన్నారు. ఆటో రంగ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యూనియన్ జిల్లా నాయకులు వుప్పాల సత్యనారాయణ, కోట మాల్యాద్రి, రావుల అంజిబాబు, బందెల రవికుమార్, చిన్ని సత్యనారాయణ, ఆరేటి రామారావు, ప్రభాకర్, రాజు, సురేష్ బాబు, కాయల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే

కొనుగోలు చేయాలి: రాము

విశాలాంధ్ర-శావల్యాపురం : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పొట్లూరు రైతు సేవా కేంద్రంలో ఏపీ రైతు సంఘం నాయకులు రైతులతో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం రాయితీపై రైతులకు అందించాలన్నారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన మిర్చి, పొగాకు ఉత్పత్తులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని, అటువంటి నిందితులను ప్రభుత్వం వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే గ్రామాలలో దళారులు తూకాలలో మోసాలు చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలోని రైతులందరూ తమ పండించిన పంటలను రైతు సేవా కేంద్రాల్లోని అమ్ముకొని మద్దతు ధర పొందాలని మిగతా 2 లో

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - విజయవాడ : రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నగరంలోని ఎన్జీవో హోంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. అనంతరం గ్రంథాలయ ఉద్యోగుల చిరకాల కోరిక 010 పద్దు ద్వారా జీతాలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెమ్యూనరేషన్ పెంపు, పెన్షన్ పీఆర్సీ అరియర్స్ తదితర అంశాలను నాయకులు దృష్టికి తీసుకురాగా సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఎన్జీవో నాయకులను సత్కరించారు. రాష్ట్ర సంఘం పూర్వ అధ్యక్షులు కోన దేవదాసులి, గ్రంథాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన కమిటీ: జిల్లా అధ్యక్షులుగా బీరం వెంకటరమణ, గౌరవాధ్యక్షులు కల్లేపల్లి మధుసూదన రాజు, జిల్లా కార్యదర్శి కే రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు, ఐవీవీ రామారావు, ట్రెజరర్ డి వి నాగ రవి, ఉపాధ్యక్షులుగా మిగతా 2 లో

పేదల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమం

తాహశీల్దారుకు వినతిపత్రం సమర్పణకు తరలిరావాలి: సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర- విజయవాడ: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాలు కోసం రెండవ దశ ఉద్యమ ప్రచార కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఇళ్లపై స్థలాలు కేటాయింపుపై చేపడుతున్న రెండవ దశ ఉద్యమంలో భాగంగా తహశీల్దార్లకు వ్యక్తిగత దరఖాస్తుల సమర్పణకు పేదలందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రసంగిస్తూ తాము అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి 4లక్షలతో మిగతా 2 లో

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : సీపీఐ నిరంతరం ప్రజా సమస్య లపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటుందని, ఇందులో భాగంగానే ఈ నెల 10వ తేదీ పేద లకు నివేశన స్థలాలు ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్ చెప్పారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలంద రికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు లేకుండా మోసం చేశారని, మా ప్రభుత్వం అధి కారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటాయించి ఇల్లు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని వారు కోరారు. తాము చేసిన వాగ్దానాన్ని ప్రభుత్వం అమలు జరిపేంతవరకు దశల వారి ఆందోళనలు నిర్వహించేందుకు సీపీఐ సన్నద్ధం అయిందన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటివరకు అన్ని నియోజకవర్గాల్లో పేదల నుంచి నివేశన స్థలాల దరఖాస్తులు సేకరించి, సచివాలయాల్లో అందజేయటం జరిగిందని, ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీ తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సహాయ కార్యదర్శి ధనరాజ్, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, చౌటపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్సాహంతో

ఉత్తమ సేవలందించండి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కొత్త సంవత్సరంలో మరింత నూతనోత్సాహంతో పని చేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏపీ ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్‌ను కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో ఉద్యోగులది కీలకపాత్రన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభివృద్ధిలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ జిల్లా ఉద్యోగులు ముందుంటారన్నారు. ప్రగతి విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు కలెక్టర్ ప్రత్యేక మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

సర్వీసులను ప్రభుత్వ సర్వీసులుగా పరిగణించాలని కోరారు. మంత్రులతో పాటు పలువురు ఐఏఎస్ అధికారులను, సిఎం పేషీలోని ముద్దాడ రవిచంద్ర ని సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి సమస్యలపై విన్నవించారు. ముఖ్యంగా కమర్షియల్ శాఖ డ్రైవర్లను బలవంతంగా రివర్స్ ద్వారా అటెండర్లుగా మార్చిన వారిని తిరిగి డ్రైవర్లుగా యధావిధిగా కొనసాగించాలని మనవి చేయగా అందుకు సానుకూలంగా స్పందించడమే కాకుండా అవుట్ సోర్స్ డ్రైవర్ల విషయంలో తగు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని అందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్స్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, పామర్తి నాగరాజు,రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ అండ్ కాంట్రాక్టు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఈడుపుగంటి మోహనరావు, మాధవ్, సురేష్, వినయ్ చిన్నయ్య, పాపారావు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. రైతులు దళారులకు తమ పంటను అమ్మడం వల్ల దళారి రూ.200ల నుంచి రూ.300లు వరకు లబ్ది పొందుతున్నాడని, ఆరుగాలం కష్టపడి పండించిన రైతు మాత్రం చివరికి నష్టపోతున్నాడని కావున రైతులందరూ తమ పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. రైతు నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, రైతులు గోను గుంట్ల శ్రీనివాసరావు, బోయపాటి యోగేశ్వరరావు, పొందూరి శ్రీనివాసరావు, గడిపూడి అంజయ్య, సాంబయ్య, చింతలపూడి ఏడుకొండలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

పి.సంపత్ కుమార్, షేక్ మస్తాన్ వలి, ఎం.సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు బీ రమణి, జాయింట్ సెక్రటరీలు ఎస్.నాగేశ్వరరావు, డి నాగేశ్వరరావు, వి.విజయ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి.రమేష్, ఏ. ప్రసన్నకుమారి, సయ్యద్ అహ్మద్, జే. శ్రీలత, మహిళా కార్యదర్శులు వై. ధనలక్ష్మి, టి.కృష్ణకుమారి, సభ్యులు డి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఐ.చంద్రశేఖర్.

పేదల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమం

ఇళ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం సెంటు స్థలం రూ1,80,000లతో నిర్మించిన ఇళ్లు నిరుపయో గంగా మారిన నేపధ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలు హర్షించారని అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్న ఇళ్ల స్థలాలు ఊసే ఎత్తడంలేదని అన్నారు. ఈ పరిస్థితిలో సీపీఐ వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నవంబరు 18నుండి ఆ నెలాఖరు వరకు సచివాలయాలలో రాష్ట్ర వ్యాప్త అర్జీల సమర్పణ మొదటి దశ జయప్రదంగా నిర్వహిస్తారని తెలిపారు. నిరుపేదలకు అత్యంత అవశ్యమైన ఇళ్ల స్థలాల సాధన ఉద్యమం జయప్రదానికి తోడ్పా దాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు సాధన కోసం పేదలంతా సమైక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. మండల కార్యదర్శి ఉప్పె నరశింహారావు, గ్రామ కార్యదర్శి ఛుక్యా దేశ్య, ఆజ్మీరి బాలాజీ రాయప్ప, లావూరి తీర్పి , లక్ష్మయ్య, శ్రీను, చిన బాలాజీ తదితర నాయకులు, పేదలు పాల్గొన్నారు.

నూతనోత్సాహంతో ఉత్తమ సేవలందించండి

కార్యాచరణతో కృషిచేస్తున్నారని ఆయన సారథ్యంలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, ఆర్.శ్రీనివాస్, ఎం.గోపాలకృష్ణ, బీవీ రమణ, కె.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కె నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాస్, పి.రాజశేఖర్, సీహెచ్ మధుసూధనరావు, ఎస్కె ఖాసీం సాహెబ్, వీవీ ప్రసాద్, టి.విద్యా సాగర్ పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి అరుదైన అవార్డు

విశాలాంధ్ర-దాచేపల్లి : దక్షిణాది ప్రైవేట్ అధ్యాపకులు, ఉపాధ్యాయుల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే ఉత్తమ అధ్యాపక అవార్డుకు దాచేపల్లికి చెందిన వంటల అమరేశ్వరి ఎంపికయ్యారు. ఈ నెల 19న గుంటూరులో నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా సావిత్రీబాయి పూలే జాతీయ ప్రతిభా అవార్డును ఆమెకు ఇవ్వనున్నట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగయ్య తెలిపారు. దాచేపల్లికి చెందిన వంటల అమరేశ్వరి ఎమ్మెస్సీ, బీఈడీ చేశారు. తాజాగా పీహెచ్డీ చేస్తున్నారు. నారాయణపురంలోని నోబుల్ సాయి జూనియర్ కళాశాల, శ్రీ వికాస్ జూనియర్ కళాశాల, శ్రీ సరస్వతీ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా చేశారు.

పేదల కోసం సీపీఐ నిరంతర పోరు

విశాలాంధ్ర-నరసరావుపేట : దేశంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎనలేని పోరాటాలు చేసిందని, ఎన్నో త్యాగాలు చేసిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు అన్నారు. సీపీఐ పార్టీ నూరు వసంతాల సందర్భంగా పట్టణంలోని మార్కెట్ సెంటర్ ఓవర్ బ్రిడ్జి వద్ద సీపీఐ జెండాను కాసా రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు, తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు జరిగాయన్నారు. కేరళ పశ్చిమ బెంగాల్లోనూ అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించిన పార్టీ సీపీఐ అని వారన్నారు. రైతుల కోసం కార్మికుల కోసం విద్యార్థుల కోసం యువకుల కోసం మహిళల కోసం గొంతు ఎత్తి పోరాటాలు చేయగల సత్తా కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. మన ప్రాంతంలో ప్రజా సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసినటువంటి చరిత్ర సీపీఐకే దక్కుతుందని, రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ప్రజానాట్య మండలి కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, పెద్ద సైదా, మస్తాన్, ముస్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సుల్లో ఆయా గ్రామాలకు చెందిన రైతుల సమస్యలను నిర్ణయించిన సమయానికి పూర్తిగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ సూచించారు. ఫిరంగిపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రైతులు మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలకు పరిష్కార మార్గం చేసి తీరాలని ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆరు నెలలోపు రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం సూచనలను పాటించి ప్రజలకు రెవిన్యూ శాఖపై నమ్మకం, భరోసా కల్పించాలని అధికారులను కోరారు. నిర్లక్ష్యం చేస్తే అధికారులే బాధ్యత వహించాలని గుర్తు చేశారు. జరిగిన రెవిన్యూ సదస్సుకు రైతుల నుంచి అడంగల్ మరియు పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం 37 అర్జీలు వచ్చాయని, అదేవిధంగా భూమి కొలతలకు రెండు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో సబ్-రిజిస్ట్రార్ శ్రీమతి సిహెచ్. భీమాబాయ్, దేవదాయశాఖ ఈవో. శ్రీనివాసరావు, మండల సర్వేయర్ జి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ షేక్. సుభానీ, గ్రామ రెవిన్యూ అధికారులు కె.బ్రహ్మయ్య, బి.రాజ్యలక్ష్మీ, సి.హెచ్.శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు కొత్తపల్లి కోటేశ్వరావు, మండవ నర్శింహారావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కాలమాని ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా శాఖ నూతన సంవత్సర కాలమాని సంఘ రాష్ట్ర ట్రెజరర్ పి.నాగరాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ సూపరింటెండెంట్ ఎం.ఎన్.మూర్తిఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికెట్లు కార్యాలయంలో రోజూ ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇవ్వగలరని తెలియచేశారు. ఈ ప్రక్రియ జనవరి ఒకటి నుండి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సాయిబాబు, ఎం.ఎస్.నాగేంద్ర రావు, పి.శ్రీనివాస రావు, రమణబాబు, కోటేశ్వర రావు, ప్రసాద లింగం, షేక్ వలి, ఆరాధ్యుల కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయురాలు సావిత్రి బాయి పూలే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బాలికల విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి హనుమంత రావు, కోలా అశోక్, నాగుల్ మీరా, నక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కేడర్‌కు 'గంజి'ని పరిచయం

విశాలాంధ్ర-మంగళగిరి: ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవిని జనసేన కేడర్‌కు చిల్లపల్లి శ్రీనివాసరావు పరిచయం చేశారు. మంగళగిరి పట్టణంలోని సీఎస్ ఆర్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో చిల్లపల్లి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా పలువురు జనసేన నాయకులకు పరిచయ కార్యక్రమం చేయటం జరిగిందని తెలిపారు. జనసేన నాయకులు గంజి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన ప్రజలను స్వయంగా పవన్ కళ్యాణ్ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని, వారు చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకొని జనసైనికులతో కలిసి పార్టీ అభివృద్ధికి ప్రజాసేవ చేసేందుకు జనసేనలో చేరినట్లు గంజి చెప్పారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్, జనసేన నాయకులు బడే కోమలి, మునగపాటి వెంకట మారుతీరావు, వాసా శ్రీనివాసరావు, చిట్టెం అవినాష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, APSARA BEGUM (Old Name), W/o. Mohammed Inayatulla, Resident of Door No.65-11-1185/10, Golusu Kondal Rao, Nagar 1st Lane, Nayara Petrol Bunk Lane, Ponnur Road, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as MOHAMMED APSARA (New Name) W/o. Mohammed Inayatulla. Hereafter my name is known as MOHAMMED APSARA (New Name) W/o. Mohammed Inayatulla.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, పరమాయకుంట, సీతారామనగర్ 4వ లైను, డోర్.నెం.8-20-33/2, కాపురస్తురాలు భారతెట్టి వీణాదేవి గారి సూచనమేరకు తెలియచేయునదేమనగా, నా క్లయింటు షేక్ అబ్దుల్ అజీజ్‌గారి భార్య షేక్ అబ్దుల్ సాబీరా మరియు వీరి కుమార్తెలు షేక్ జాకీరా, షేక్ సలీమా, షేక్ నసీమా గార్ల వద్దనుండి నా క్లయింటు ది.11-04-2013న విక్రయ స్వాధీన అగ్రిమెంటు వ్రాయించుకొని ఆ తదాది నుండి నేటి వరకు సదరు స్వాధీన అగ్రిమెంటు తాలూకు ఆస్తిలోనే నివాసం వుంటున్నారు. కాగా ది.28-12-2024న తేదిన డాక్యుమెంటు జిరాక్స్ తీసుకొనుటకు గాంధీబొమ్మ సెంటర్ పాత గుంటూరుకు వచ్చి జిరాక్స్ తీసుకొని నా క్లయింటు ఆటోద్విచక్ర వాహనంపై ఇంటికివెళ్ళి చూసుకొనగా షేక్ అబ్దుల్ సాబీరా గారి పేరుతో ది.05-01-1999న తేదిన అంబటి పున్నయ్యగారి భార్య అంబటి పద్మావతి గారు వ్రాయించి ఇచ్చిన విక్రయ స్వాధీన అగ్రిమెంటు మరియు అంబటి పద్మావతి గారి పేరుమీద మండల రెవిన్యూ ఆఫీసర్, గుంటూరు వారు పరమాయకుంట గ్రామం నందు సర్వే నెం.445లో మంజూరు చేసిన ప్లాట్ నెం.28 తాలూకు ఒరిజినల్ ఉత్తర్వుల యొక్క సమూనా (ఆర్.సి.నెం. 240/77ఎ) మరియు బి-ఫామ్ రెండూ కూడా కనిపించలేదు. వెనువెంటనే నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి జిరాక్స్ షాపుకు వచ్చిన దారిలో వెళ్ళి విచారించగా సదరు డాక్యుమెంట్లు ఏవియూ కూడా కనిపించలేదు. కావున సదరు డాక్యుమెంట్ ఒరిజినల్ ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును అట్లుగాక సదరు డాక్యుమెంట్లను ఉపయోగించి ఎవరైనా ఏవిధమైన లావాదేవీలు జరిపినయెడల అట్టివారిపై నా క్లయింటు చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలు తీసుకొనగలరని తెలియజేయడమైనది.

వలివేటి నాగేశ్వరరావు, అడ్వకేట్
నగరంపాలెం, గుంటూరు. సెల్: 9032061847

భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక గౌరవాధ్యక్షురాలిగా డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పమిడిముక్కల విజయ భారతీయ సాంస్కృతిక సంగీత కళావేదిక గౌరవాధ్యక్షురాలుగా నియమితులయ్యారు. నియామక పత్రాన్ని భారతీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు, అఖిల భారత పంచాయితీ పరిషత్ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, కెఎస్ఆర్ నర్సింగ్ కాలేజీ అధినేత లయన్ కావూరి విజయ్ చంద్, కళావేదిక కార్యవర్గ సభ్యులు ఆచారి, అన్నం రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ భారతీ కళావేదిక నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అమరావతి రోడ్డు లోని గుంటూరు అన్నదాన సమాజం ఆడిటోరియంలో 2025 సంక్రాంతి సంబరాలు మూడు రోజులు పాటు జరగనున్నట్లు భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు పేర్కొన్నారు. 13వ తేదీన శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారిచే జనరల్ బోగీలు, అలాగే బుతువులేని కాలం నాటిక, 14న కిడ్నాప్ నాటిక, అదేవిధంగా 'మరీ అంతొద్దు'అనే మరో నాటిక, 16న సినీ సంగీత విభావరి ఉంటుందన్నారు.

చంద్రబాబుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నరసరావుపేట : నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వెలగపూడి సచివాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. నిత్యం ప్రజలతో మమేకమై నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న డాక్టర్ అరవింద బాబును ముఖ్యమంత్రి అభినందించారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బెల్లంకొండ అనిల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బారావులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు సీపీఐ నాయకులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కారంపూడి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డికి సీపీఐ నాయకులు శుక్రవారం శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని రైతాంగ సమస్యలు, కార్మిక సమస్యలు పట్ల దృష్టి సారించాలని వారు కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివా సరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, సహాయ కార్యదర్శులు మేకపోతు చినకోటిరెడ్డి, కూరా కుల వెంకట శివయ్య, కారంపూడి శాఖ కార్యదర్శి సూరె హనుమంతరావు, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరి శ్రీను, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఏకే నాగమణి పాల్గొన్నారు.

నేడు భాష్యం ప్రవీణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, పెదకూరపాడు నియోజక వర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఈ నెల 4వ తేదీన నియోజకవర్గ పరిధిలోని క్రోసూరు మార్కెట్ ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా టీడీపీ కార్యదర్శి అత్తిమల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, కూటమి నాయకులు భాష్యం ప్రవీణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : నరసరావుపేటలోని డాక్టర్ రామలింగారెడ్డి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సీపీఐ సీనియర్ నాయకుడు, పింఛనుదారుల సంఘం మండల శాఖ కార్యదర్శి బుర్రి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురంలోని శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పింఛనుదారులు, నిరుపేద వృద్ధులు, మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. రేషన్, ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకురావాలన్నారు.

రేపు బయోమెట్రిక్ శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : లైఫ్ సర్టిఫికెట్ కోసం ఆదివారం బయోమెట్రిక్ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఐ సీనియర్ నాయకుడు, పింఛనుదారుల మండల శాఖ కార్యదర్శి బుర్రి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురంలోని శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఆధార్ కార్డు తీసుకొని పింఛనుదారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రజా ఉద్యమాలకు దర్పణం.. విశాలాంధ్ర..: మారుతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రజా ఉద్యమాలకు దర్పణంగా విశాలాంధ్ర దినపత్రిక నిలుస్తోందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతీవరప్రసాద్ అన్నారు. విశాలాంధ్ర దినపత్రిక వెలువరించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పార్టీ నాయకులతో కలసి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి అక్షర యుద్ధం చేసిన చరిత్ర విశాలాంధ్రదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన ప్రతి ఉద్యమంలో విశాలాంధ్ర కీలక పాత్ర పోషించిందన్నారు. కట్టు కథలకు నిలవెత్తు నిదర్శనాలుగా మారుతున్న వార్త ప్రపంచంలో ప్రజల విశ్వసనీయత పొందిన పత్రిక విశాలాంధ్ర అని తెలిపారు. ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, ఆ ఉద్యమాల్లో ప్రజలను సమరోన్ముఖుల్ని చేసింది విశాలాంధ్ర అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, విశాలాంధ్ర చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల విలేకర్లు షేక్ అల్లాబక్షు, వై.శ్రీనివాసరావు, దివి దాసు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాలి: డాక్టర్ కొల్లా అమర్

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా విశాలాంధ్ర దినపత్రిక ఉండాలని ప్రగతి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ కొల్లా అమర్ అన్నారు. శుక్రవారం ఆయన విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేశ, అంతర్జాతీయ ప్రజా ఉద్యమాలను విశాలాంధ్ర దినపత్రిక ద్వారా తెలుసుకుంటున్నామని వెల్లడించారు.

టీడీపీతోనే కులవృత్తులకు న్యాయం: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో వడ్డెర్లు సహా కులవృత్తులకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వడ్డెర సామాజిక వర్గం పూజ్యుడు వడ్డె ఓబన్న జీవితం వారి చరిత్రకు, ప్రాధాన్యతకు, పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. వినుకొండ నరసరావుపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహాన్ని వినుకొండలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా కూడా వడ్డెరల్లో బాగా చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చాలని సీఎం చంద్రబాబు ఆనాడు జీవో 173 విడుదల చేసి సత్యపాల్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేశారని, దాన్ని ముందుకు తీసుకెళ్లాలని వడియరాజుల తరఫున సీఎంను కోరతానని తెలిపారు. వినుకొండలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వడియరాజులు కోరారని, అందుకే రూ.2-3 కోట్లతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, విగ్రహ కమిటీ చైర్మన్ పల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి బత్తుల నరసింహారావు, మాజీ కౌన్సిలర్ బత్తుల బాలరాజు, కౌన్సిలర్ దేవల్ల ప్రసాద్, బత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పోరాట యోధురాలు సావిత్రీబాయి పూలే: సీపీఐ

విశాలాంధ్ర-దాచేపల్లి : సావిత్రిబాయి పూలే ఒక సామాజిక పోరాట యోధురాలని సీపీఐ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ అన్నారు. పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీపీఐ శాఖ సంయుక్తంగా ఆమె జయంతి వేడుకలను నిర్వహించారు. కళాశాలలోని మహిళా అధ్యాపకులు జ్వాలాంబ, స్వాతి, కోటేశ్వరి, నర్మదను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తెచ్చిన ధీశాలి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీమూర్తికి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం తుది వరకు ఆమె శ్రమించినట్లు చెప్పారు. నగర పంచాయతీ కౌన్సిలర్ షేక్ షరీఫ్ మాట్లా డుతూ తొలి మహిళా ఉపా ధ్యాయురాలైన ఆమె గొప్ప సంఘ సంస్కర్త, రచయిత అన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఆమె కృషి చేసినట్లు తెలిపారు. ఐక్య వేదిక నాయకులు గద్దల వేదమణి, ముస్యం వెంకటేశ్వర్లు, పీవీ నరసింహారావు, గరికపాటి వెంకటేష్, వట్టెపు సుందరరావు, పఠాన్ రహీం, కొండవీటి కొండలరావు, గోసు మస్తాన్‌రావు, ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, అధ్యాపకులు వెంకటరెడ్డి, నరసింహారావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, వాసు, రవి తదితరులు పాల్గొన్నారు.

రేపు 'ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న నిరంతర శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 5న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రాంగణం నందు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గుండె, మెదడు, నరాలు, పక్షవాతం, జీర్ణకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకలు, కీళ్ల వ్యాధులు, జ్వరాలు, సంక్రమణ వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, స్త్రీ ప్రసూతి వ్యాధులు, ఫెర్టిలిటీ సమస్యలు, షుగర్, థైరాయిడ్, రక్తపోటు వంటి సమస్యలపై నిష్ణాతులైన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తారు. అదేవిధంగా గుండెపోటు, పక్షవాతం వంటి అత్యవసర పరిస్థితుల సమయంలో మొదటి గంటలో తీసుకోవాల్సిన ఫస్ట్ ఎయిడ్, బేసిక్ లైఫ్ సపోర్ట్ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. డాక్టర్ పోతినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో అగ్రశ్రేణి వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని బీపీ, బీఎంఐ, షుగర్ ఈసీజీ, గుండె స్కానింగ్, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ పేర్కొంది. వైద్య శిబిరంలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా అపాయింట్‌మెంట్ తీసుకోవాలని సూచించారు. ముందుగా అపాయింట్‌మెంట్, వివరాల కోసం 0863-2377777 నంబర్‌ను సంప్రదించాలని హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వారు వెల్లడించారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభించిన జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఒక్కొక్కరికి రూ.25 లక్షల విలువైన వైద్య సేవలు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా అందులో కవరేజ్ ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో ఏటా 70 వేల కొత్త క్యాన్సర్ కేసులు, 40 వేల వరకూ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఇలాంటి పరిస్థితుల్లో ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుని శుక్రవారం ఆయన ప్రారంభించారు. గ్రామాల్లోనూ ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయాలని ఒమేగా యాజమాన్యం, వైద్యుల్ని కోరారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రభుత్వ పరంగానూ ప్రోత్సహించాలని, రైతులు కూడా నాణ్యమైన ఆహార ఉత్పత్తులు పండించేందుకు ముందుకు రావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పి.వి.సురేష్ బాబు, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం ఎస్సీ కాలనీలో శుక్రవారం భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, విద్యాప్రదాత, సంఘసంస్కర్త, కవయిత్రి సావిత్రి బాయ్ 194వ జయంతి వేడుకలు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డే మధుసూదనరావు సారథ్యం వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకట క్రిష్టమ్మ, హేమాకాంత్, దార ఇస్సాకు, కూడల మంత్రాల పున్నయ్య, కె.కోటయ్య, కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో: సావిత్రిబాయి పూలే జయంతిని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజర్ల ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సుశీల, శివకుమారి, బేగం, నాగమ్మ శ్రీదేవి లక్ష్మీ దుర్గ భీమవరపు శ్రీనివాసరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో సాధినేని నేహ ప్రతిభ

విశాలాంధ్ర-పెదకూరపాడు : విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన సీనియర్ వాలీబాల్ పోటీల్లో జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని సాధినేని నేహ ఆంధ్ర రాష్ట్రం జట్టుకి ఎంపికై రాజస్థాన్‌లో ఈ నెల 7, 8, 9, 10 తేదీలలో జరుగబోతున్న జాతీయస్థాయి పోటీల్లో తలబడబోతుంది. జాతీయస్థాయి పోటీల్లో కూడా ప్రతిభను కనబరిచి పెదకూరపాడుకి పేరు తీసుకురావాలని స్కూల్ డైరెక్టర్ రాము, కవిత, విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రకృతి ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర-దుర్గి: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని తహశీల్దార్ ఐ ఫణీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మవరం రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తి స్టాల్‌ను రెవెన్యూ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేశారు. ఎల్‌టిఓ.ఎస్ వెంకయ్య ఐసీఆర్పీలు పి.శ్రీనివాసరెడ్డి, పి.వెంకయ్య, పి.లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : కాంగ్రేసేతర పాలనలో దిగజారిపోయిన ఆర్థిక పరిస్థితి నుంచి దేశాన్ని కాపాడటం కోసం చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం కోసం నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రిగా నియమించి పలు విప్లవాత్మక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టిస్తే సోనియా గాంధీ ఆయన్ను దేశ ప్రధానిగా చేసి ప్రపంచ దేశాల ముందు భారతదేశం తలెత్తుకొనే పరిస్థితి కల్పించారని పల్నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ఇండియా కూటమి సభ్య పార్టీలైన సీపీఐ, సీపీఎం, వీసీకే పార్టీలు, రాష్ట్రీయ జనక్రాంతి, సీమాంధ్ర సాధన సమితి వివిధ ప్రజా

సంఘాల నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు. అలెగ్జాండర్ సుధాకర్, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీవరప్రసాద్, సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై.రాధాకృష్ణ, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసు భానుప్రసాద్, వీసీకే పార్టీ జిల్లా కార్యదర్శి వంజా ముత్తయ్య, రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్, సీమాంధ్ర సాధన సమితి అధ్యక్షుడు అల్లాబక్షు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా మోహన్‌రావు పెద్దసంఖ్యలో కాంగ్రెస్

ఇండియా కూటమి పార్టీలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి

నాయకులు, కార్యకర్తలు హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన ఎం.రాధాకృష్ణ ప్రతిపాదన మేరకు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని తీర్మానించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సీపీఐ నాయకురాలు చెరుకుపల్లి నిర్మల పూలమాల వేయగా నాయకులు, కార్యకర్తలు జయంతి జేజేలు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ తియగూర ఎల్లమందరెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్, చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ, పల్నాడు జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు వై.రాధాకృష్ణ, సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, నాయకులు పేలూరి రామారావు నాయుడు, శివకుమార్, సీపీఎం నాయకులు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార రంగాన్ని ఆదుకోండి

మంత్రి టీజీ భరత్‌కు యేల్చూరి విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకొని ప్రభుత్వ పరంగా సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గుంటూరు అధ్యక్షులు యేల్చూరి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఉదయం మంత్రి కార్యాలయంలో యేల్చూరి వెంకటేశ్వర్లు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో కలిసి మంత్రి భరత్‌తో వ్యాపార రంగానికి సంబంధించిన అనేక సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ పరంగా పరిశ్రమలకు అందవలసిన బకాయిలను, అందవలసిన సహాయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా గెలుపొందిన యేల్చూరి వెంకటేశ్వర్లును మంత్రి భరత్ అభినందించారు. అనంతరం మంత్రి టీజీ భరత్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వెచ్చా కృష్ణమూర్తి, సీవీ సుబ్బరాయుడు, దేవంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటు మూడు రోజులు మూసివేత

విశాలాంధ్ర-దుగ్గిరాల : అత్యవసర మరమ్మతుల నిమిత్తం మండల కేంద్ర మైన దుగ్గిరాల రైలుపేటలోని రైల్వే గేటును మూడు రోజులు పాటు మూసి వేయడం జరుగుతుందని రైల్వే అధికారులు ఒక ప్రకటన తెలిపారు. శుక్ర, శని ఆదివారాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైల్వే గేట్ మూసి వేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు, ప్రజలు గమనించి ఇతర మార్గాల ద్వారా ప్రయాణం చేయాలని కోరారు.

రెవెన్యూ సదస్సుకు 19 అర్జీలు

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని నిడుముక్కల గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 19 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కె.నాసరయ్య తెలిపారు. వీటిలో రెవెన్యూ 2, సర్వే 8, ఎండోమెంట్‌కు సంబంధించి 9 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ పొందిన తహశీల్దార్‌ను గ్రామ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : అనేక పాఠశాలలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తపేటలోని మున్సిపల్ బాయిస్ హైస్కూలులో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ మౌలాబి మాట్లాడుతూ ఆనాటి సామాజిక పరిస్థితులలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని మహిళల విద్యా వికాసానికి సాహసోపేతంగా ముందడుగు వేసిన తొలి ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో స్థానం సంపాదించేలా తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసాద కుమారిని దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలే వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, సభ్యులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకంలో ఉపాధి అవకాశాలు మెండు

ప్రొఫెసర్ నరసింహారావు

విశాలాంధ్ర-గుంటూరు: పర్యాటక రంగంలో ఇతోధిక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ సంస్థ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ వీవీఎల్ నరసింహారావు ఉద్బోధించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శుక్రవారం ఎంబీఏ - ట్రావెల్, టూరిజం మేనేజ్మెంట్ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యాటక, ఆతిథ్య రంగాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, క్రమ శిక్షణతో పాటు కమ్యూనికేషన్, టెక్నాలజీ పరంగా మంచి నైపుణ్యత సాధించాలని చెప్పారు. పర్యాటక రంగమంతా నైపుణ్యతపై ఆధారపడి ఉందని, అందుకనుగుణంగా విద్యార్థులు శిక్షణ పొందాలని, తద్వారా మంచి ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్, టికెట్ బుకింగ్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, గైడింగ్ అండ్ టూర్ మేనేజింగ్ స్కిల్స్ తదితరాలు అభ్యసించాలన్నారు. టూరిజం అండ్ హాస్పిటాలిటీ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ పి.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ నరసింహారావు టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ విభాగం వ్యవస్థాపకుడిగా ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ సందర్భంగా నరసింహారావును శాలువా, బొకేతో సన్మానించారు. టూరిజం మార్కెటింగ్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ - ఎడ్యుకేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పుస్తకాలను బహుకరించారు. డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ సభ్యులు రహమాన్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీత సోనీ, డాక్టర్ రాజేష్, డాక్టర్ రాజీవ్, పరిశోధకులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జీవితకాల సాఫల్య పురస్కార ప్రదానం

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపేట కవిరాజపార్కులోని రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో మాస సమావేశం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు మాచి రాజు రామకృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. అసోసియేషన్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు పినపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా సభ్యులందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. నండూరి నారాయణరావు తొలి ఉపాధ్యాయిని షేక్ ఫాతిమా చిత్రపటాన్ని అసోసియేషన్ కార్యాలయంకు బహుకరించారు. ఆయన మాట్లాడుతూ షేక్ ఫాతిమా భారతదేశంలో తొలి ఉపాధ్యాయినిగా పని చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆమె ముస్లిం మహిళ అయినప్పటికి ఎన్నో సమస్యలను ఎదురొడ్డి ఉపాధ్యాయినిగా విధులు నిర్వహించిందన్నారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది శభాష్ అనిపించుకున్న మహిళ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో స్త్రీలు ముందుకు సాగాలన్నారు. అనంతరం గుర్రం జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు పినపాటి రవికుమార్ మాచిరాజు రామకృష్ణమూర్తి, మాతంగి సత్య సాగర్‌లకు గుర్రం జాషువా జీవితకాల సాఫల్య పురస్కారం అందజేశారు. పినపాటి రవికుమార్ మాట్లాడుతూ జాషువా రచనలు సమాజాన్ని ఎంతో మేల్కొల్పాయని, సమాజం కోసం జాషువా రచన సాహిత్యాన్ని వినియోగించారని వెల్లడించారు. పెన్షనర్ అసోసియేషన్‌లో అసోసియేషన్ మనుగడ, సభ్యుల సమస్యలు పరిష్కరించడంలో మాచిరాజు రామకృష్ణమూర్తి, మాతంగి సత్యసాగర్ సుదీర్ఘకాలం పనిచేయడం అభినందనీయమన్నారు. వీరి సేవలకు గుర్రం జాషువా జీవితకా సాఫల్య పురస్కారం అందించడం ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేత విజ్ఞాన్స్ వర్సిటీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో 18వ ఎడిషన్ మహోత్సవ్-2కె25లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేతగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ నిలిచింది. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలపై విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు 25 పరుగుల తేడాతో గెలిచి చాంపియన్స్‌గా నిలిచారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ తరుణ్ మల్ల 3 ఫోర్లతో 31 పరుగులు, అఫ్రీద్ ఖాన్ 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 22 పరుగులు, అభిషేక్ 18 పరుగులు, మాటిన్ 14 పరుగులు చేశారు. నరసరావుపేట కాలేజీ బౌలర్ మనోహర్‌కు 3 వికెట్లు లభించాయి. అనంతరం 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 74 పరుగులు మాత్రమే చేసి 25 పరుగుల తేడాతో ఓటమి చెందింది. మూడో స్థానంకు జరిగిన పోటీలో బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీపై ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కాలేజీ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. క్రికెట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ - సీహెచ్ అఫ్రీద్, బెస్ట్ బౌలర్ - జి.దీపక్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ - మల్ల తరుణ్ నిలిచారు. కార్యక్రమంలో విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ డిపార్ట్మెంట్ డైరెక్టర్, కోచ్‌లు, మెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుడితి రాజశేఖర్ సర్వీస్ పొడిగింపును స్వాగతిస్తున్నాం: లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో 1992వ బ్యాచ్‌కి చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ సర్వీస్‌ను మరో ఏడాది పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుడితి రాజశేఖర్ ఆంధ్రప్రదేశ్‌లో గత 32 సంవత్సరాలుగా పేదల పక్షపాతిగా, గ్రామీణ అభివృద్ధికి కృషి చేస్తూ, కోటి మంది మహిళలు స్వయం సహాయక గ్రూపులలో సంఘటితం కావటానికి, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సదుపాయం మెరుగు కావడానికి కృషి చేసినట్లు చెప్పారు. హార్వర్డ్ యూనివర్సిటీలో ఎంబిఏ, అహ్మదాబాద్ ఐఐఎంలో మేనేజ్మెంట్ సిస్టంలో డిప్లమాతో పాటు మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ చేసి 1992 నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం వివిధ హోదాలలో అవినీతి రహితంగా సేవలు అందించిన బుడితి రాజశేఖర్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పెంచడం హర్షణీయమని కొనియాడారు. ప్రధానంగా వ్యవసాయ రంగంలో కౌలుదారుల గుర్తింపు, కౌలు దారులకు భద్రత కల్పించడం వ్యవసాయం చేస్తూ అతివృష్టి, అనావృష్టి, అకాలవృష్టి లాంటి విపత్తులను ఎదుర్కొంటున్న కౌలు దారులకు ప్రభుత్వ సహాయం అందేవిధంగా కౌలుదారుల నూతన చట్టం రూపకల్పన జరుగుతున్న సమయంలో బుడితి రాజశేఖర్ సేవలు అవసరమని భావిస్తున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని డీపీఓ సాయికుమార్ కోరారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన అనేక సమస్యలు గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో కొందరు ప్రబుద్ధులు అనధికారికంగా ఖాళీ స్థలాలను ఆక్రమిస్తున్నారని, ఇటీవల బీసీ హాస్టల్ వద్ద ఓ వ్యక్తి అక్కదేవతల చెరువును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని పంచాయతీ అధికారులు వాటిని అడ్డుకోవడం జరిగిందన్నారు. అలాగే మంగళగిరికి చెందిన ఓ వ్యక్తి కొండ పక్క స్థలాన్ని ఆక్రమించుకున్నారని, దానికి అప్పటి రాజకీయ నాయకులు, పంచాయతీ అధికారి పి.శ్రీనివాసులు రెడ్డి సహకరించారని ఆ వ్యక్తికి ఇంటి పన్ను, కరెంటు కూడా ఇచ్చారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారని, త్వరలోనే అనధికారంగా వేసిన ఇల్లును ఖాళీ చేయించాలని గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి డీపీఓ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సాయి లీల, పంచాయతీ కార్యదర్శి గొట్టం హరిబాబు, సర్పంచ్ తోకల సరోజిని గ్రామస్తులు పాల్గొన్నారు.

'శర్మ శతకం' గ్రంథావిష్కరణ



విశాలాంధ్ర-విజయవాడ : సామాజిక, సమకాలీన, రాజకీయ అంశాలను స్పృశిస్తూ కవి, రచయిత శర్మ సీహెచ్, రాసిన 'శర్మ శతకము' పద్య సంపుటి శుక్రవారం ఆవిష్కృత మైంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న 35వ విజయవాడ పుస్తక ప్రదర్శన ఇందుకు వేదికైంది. అచ్చంగా రచయితల కోసమే ఏర్పాటు చేసిన రైటర్స్ స్టాల్ లో సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శర్మ రాసిన పద్యాలు సమాజానికి ఉపకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రచయిత శర్మ సీహెచ్, ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ చిల్లర భవానీదేవి, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, 64 కళలు డాట్ కామ్ ఎడిటర్ కళాసాగర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం : ఎమ్మెల్యే

రాష్ట్రస్థాయి బ్రాహ్మణ క్రికెట్ టోర్నీను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: కూటమి ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. గురు వారం సాయంత్రం పట్టణ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర నగర్ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్‌ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా భిమానులను క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని క్రీడల్లో రాణించటం వలన రాష్ట్రానికి ఎంతో గర్వకారణంగా నిలుస్తుందని అలాగే క్రీడల్లో పాల్గొన్న వ్యక్తులు ఎంతో చురుకుగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఆమె వెంట పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

కథా రచయిత రెంటాల హనుమత్ ప్రసాద్ గుండె పోటుతో మృతి

- ప్రసాద్ మరణం పట్ల అరసం సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ: కథా రచయిత రెంటాల హనుమత్ ప్రసాద్ (70) గుండె పోటుతో శుక్రవారం విజయవాడలో మరణించారు. ఆయనకు భార్య కుమార్తె వున్నారు. దాదాపు 150 కథలు రాశారు. కొన్ని కథలకు బహుమతులు పొందారు. రెంటాల హనుమత్ ప్రసాద్ కథలు పేరుతో ఒక సంపుటిని ప్రచురించారు. ప్రముఖ కథా రచయిత, స్వాతి సపరివార పత్రికలో సుదీర్ఘకాలం పనిచేసిన హనుమత్ ప్రసాద్ మృతికి అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపింది. అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ "అరసంతో చిరకాల సన్నిహిత్యం గల, ఒక మంచి మిత్రుడిని కోల్పోయిమని వారు పేర్కొన్నారు. సమాజంలోని వ్యధలు, ఆర్థిక వ్యత్యాసాలు, అవినీతి, స్త్రీ పురుష సంబంధాల్లో వెలుగు నీడలను చిత్రించిన వైవిధ్య భరితమైన కథలు రెంటాల హనుమత్ ప్రసాద్ రాశారని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.

ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

ప్రారంభించిన డిపో మేనేజర్ హనుమంతరావు

విశాలాంధ్ర - చల్లపల్లి : ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ డిపో మేనేజర్ కే.హనుమంతరావు కోరారు. శుక్రవారం చల్లపల్లిలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో, కొరియర్ సేవల కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ తక్కువ చార్జీకే నాణ్యమైన, వేగవంతమైన సేవలు ఆర్టీసీ కార్గో, కొరియర్ ద్వారా అందిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి.శ్రీధర్, ఏడీసీ బి.వెంకటేశ్వరరావు, నిర్వాహకుడు షేక్.ఏజాజ్ అహ్మద్ , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, టీడీపీ సీనియర్ బీసీ నాయకులు పెనుమూడి శ్రీనివాసరావు, మెట్రో ఆప్టికల్స్ అధి నేత ఆకురాతి హరిప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన

" స్మార్ట్ ప్యాడీ షెల్టర్" ప్రదర్శన

డి.ఇ.ఓ.చే ద్వితీయ బహుమతి తీసుకుంటున్న సురేష్, మౌనీష్.

విశాలాంధ్ర -పమిడిముక్కల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -పమిడిముక్కల విద్యార్థి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు తయారు చేసిన "స్మార్ట్ ప్యాడీ షెల్టర్" రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయులు వి.కేశవ నారా యణ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లా డుతూ ఇటీవల మండల స్థాయిలో నిర్వహిం చిన ప్రదర్శనలో సదరు ప్రదర్శన జిల్లా స్థాయికి ఎంపికైందని, గుడివాడ మాంటి సోరి పాఠశాలలో జిల్లాస్థాయిలో 25 మండ లాల నుంచి 75 ప్రదర్శనలు రాగ జిల్లా విద్యాశాఖాధికారి పి.జె.రామారావు, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ అహ్మద్ పర్యవేక్షణ లో సదరు ప్రదర్శనకు ద్వితీయ బహుమతి వచ్చిందని ఈ నెల 5,6 తేదీలలో పెనమ లూరులోని మురళీ రిసార్ట్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగాసైన్స్ ఉపాధ్యాయుడు బి.సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతేనని వారు ఆరుగాలం శ్రమించి పండిం చిన ధాన్యం అకాల వర్షాలకు రైతులు పడే అవస్థలు వర్ణనాతీతమని ఈ నేపథ్యంలో మన ప్రయత్నంగా స్మార్ట్ ప్యాడీ షెల్టర్‌ని విద్యార్థితో తయారు చేయించానని అది రాష్ట్రస్థాయి ప్రదర్శనకు వెళ్ళటం సంతో షంగా ఉందన్నారు. గైడ్ టీచర్ బి.సురేష్ కుమార్‌ని, విద్యార్థి మౌనీష్‌ని, డివైఇఓ, ఎంఇఓ ఐ.పద్మారాణి, ఎంఇఓ-2 శ్రీనివాస్ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటి సభ్యులు అభినందించారు.

అధునాతన సదుపాయాలతో ఆదాయ పెంపు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సహకార సంఘంలో అధునాతన సదుపాయాల కల్పన ద్వారా రైతులకు ఆదాయ పెంపు మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని తిరువూరు పాల శీతల కేంద్రం మేనేజర్ టి.సాంబ శివమూర్తి అన్నారు. మండలంలోని కలగర పంచాయతీ శివారు రామచంద్రపురం పాల సేకరణకేంద్రంలో శుక్రవారం సంఘ అధ్యక్షు రాలు దొడ్డా లక్ష్మీనరసమ్మతో కలసి ఏఎంసీయూ (ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్)ను ప్రారంభించారు. కృష్ణామిల్క్ యూనియన్ ద్వారా సహకార సంఘంలోని సభ్యులకు అదనపు ఆదాయం కోసం చేపడుతున్న చర్యలు, రాయితీపై కల్పిస్తున్న సదుపాయాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బి.శివనాగేశ్వరరావు, కార్యదర్శి చెన్నారెడ్డి, పలువురు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గుణదలలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ: విద్యుత్ మరమ్మత్తులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని గుణదల ఏఈ యం కిరణ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గుణదల పరిధిలోని 220కెవిసాంకేతిక పనులు అత్యవసరం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయ ఏర్పడవచ్చని అన్నారు. ఒకవేళ మరమ్మతుల్లో అంతరాయం ఏర్పడితే ప్రజలు సహకరించాలని కోరారు.

పగా...పైశాచికమా?

- అర్ధరాత్రి పార్కింగ్ చేసిన బైకులపై పెట్రోల్ పోసి తగలపెట్టిన దుండగుడు

- భవానీపురంలో ఘటన

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పగా... పైశాచికామా కానీ పార్కింగ్ చేసిన బైకుల పై పెట్రోల్ పోసి దుండగులు తగలపెడు తున్నారు. విజయవాడ విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ కోటయ్య వీధిలో పార్కింగ్ చేసిన బైకులపై దుండగుడు పెట్రోల్ పోసి నిప్పంటి చాడు. ఈ ఘటన శుక్ర వారం భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘట నలో మూడు స్కూటర్లు, రెండు బైకులు తగలబడ్డాయి. గుర్తుతెలియని వ్యక్తి అర్ధరాత్రి ఒంటిగంటకు బైకులకు నిప్పు పెడుతున్న దృశ్యాలు దగ్గరలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా తగల బడిన వాహనాల యజ మానులు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఇళ్ల ముందు పార్కి చేసిన బైకులను గుర్తుతెలియని వ్యక్తులు తగలపెట్టడం ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగా యని స్థానికులు చెబుతున్నారు. వాహనాల యజమానులు ఫిర్యాదుతో భవానీపురం పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకునే పనిలో పడ్డారు. అయితే ఈఘటనలో మరో వాదన కూడా వినిపిస్తుంది. కొందరు మద్యం మత్తు లో ఇలా చేసి ఉంటారని స్థాని కులు చెబుతున్నారు. అర్ధరాత్రి సమ యంలో కొందరు మద్యం మత్తు లో బైక్‌లకు నిప్పుపెట్టి ఉంటా రని అనుమాని స్తున్నారు. ఇళ్ల ముందు బైకులు పార్కి చేయాలంటే భయంగా ఉందంటు న్నారు. అందుకే రాత్రి వేళల్లో పోలీ సుల పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని కోరుతున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని చెబుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పాఠశాల యాజమాన్యం కమిటీలకు శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి : పాఠశాల యాజమాన్యం కమిటీలు (పాఠశాల విద్యా కమిటీలు)తమ హక్కులను ఉపయోగించుకుంటూ విధులను సైతం నిర్వహించటంలో బాధ్యతాయుతంగా ఉండాలని ఎన్.ఎం.ఎఫ్ కూచిపూడి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కూనం రెడ్డి లక్ష్మీ కళ పేర్కొన్నారు. ఈనెల 3 నుంచి 5వ తారీఖు లోపు ఏదో ఒక రోజున నిర్వహించాల్సిన పాఠశాల విద్యా కమిటీలలో భాగంగా పెదసనగల్లు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కూచిపూడిలోని మండల పరిషత్ ఉత్తర దళితవాడ ఎలిమెంటరీ స్కూల్లో శుక్రవారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించి వారికి అవసరమైన మేరకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు విధులు బాధ్యతలు, బాలల హక్కులుపరిరక్షణ, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ-విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు, పాఠశాల సామాజిక తనిఖీలు, పాఠశాల అభివృద్ధి-ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు-వాటి పరిష్కారం తదితర అంశాల నిర్వహణ పై సవివరంగా వివరించారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ అధ్యక్షత వహించిన ఈ శిక్షణా తరగతులలో వైస్ ఛైర్మన్ సింహాద్రి విజయలక్ష్మి, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాధవరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-పెద పారపూడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా (ఏవో) పనిచేస్తున్న గుంజా మాధవరావు అక స్మిక మృతి పట్ల స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సంతాప సభ శుక్రవారం జరిగింది. ఈ సభలో పంచాయతీ రాజ్ సిబ్బంది కొద్దిసేపు మౌనం పాటించారు. ఎంపీడీ వో టి సీతామహాలక్ష్మి, ఈ ఓ పి ఆర్ డి వంగ శ్రీనివాస్ (వంశీ), సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, టైపిస్ట్ ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శులు సాగర్ రాణి, దయామణి, సురేంద్ర, షరీఫ్, కిరణ్, లావణ్య, విజయ్, రాజేంద్రప్రసాద్, సంతాపం వెలిబుచ్చిన వారిలో ఉన్నారు.

ఇళ్ల స్థలాల అర్జీలు సేకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఇళ్ల స్థలాలు లేని నిరు పేద లకు స్థలాలు అందజేయాలని కమ్యూనిస్టు పార్టీ ఆదేశా నుసారం మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అమృతపురంలోని స్థలాలులేని నిరుపేదల నుండి అర్జీలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు మోదుమూడి రామా రావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, మహిళ సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి, ఎర్రం శెట్టి ఎల్లారావు, పోతల సంజీవమ్మ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి

విశాలాంధ్ర- కూచిపూడి : సావిత్రిబాయి జ్యోతిరావు పూలే తన భర్తతోపాటు కలసి భారత దేశంలోని మహిళ హక్కులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించి భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలుగా నిలిచారని ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ మాధవి పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిధి లోని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్ర వారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆడపిల్లల విద్య కోసం నిరంతరం పాటుపడిన చైతన్యమూర్తి సామాజిక ఉద్యమ కారిణి అయిన సావిత్రిబాయి పూలే భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయు రాలని పేర్కొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వైస్ ప్రిన్సిపాల్ కెఆర్.మంజుల, అధ్యాపకులు సిహెచ్ జగదాం బిక, డాక్టర్ ఏ వి వి మల్లేశ్వరమ్మ, జి కరుణ శ్రీ, రత్న మేరీ, సంకుల కిరణ్మయి, సునీత, టీ కరుణ, పాల్గొని జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ : కటకం

విశాలాంధ్ర-పెడన : విశాలాంధ్ర 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో నిజాన్ని నిర్భయంగా రాష్ట్రంలోని సమస్యలను తెర మీదకు తెస్తు అధికారులకి ప్రజలకి మధ్య వారధిలా పనిచేస్తున్న విశాలాంధ్ర దినదిన అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ కటకం ప్రసాద్ ఆకాంక్షించారు. కమిషనర్ గోపాలరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, 17వ కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్,6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యూం , 19 వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల. జైయేసు, 18 వ ఇన్చార్జ్ కోమట్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ మరణించిన వంట, పారిశుద్ధ్య కార్మి కులు, నైట్ వాచ్‌మెన్‌లకు జీవితబీమా సౌకర్యం కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.కృష్ణా జిల్లా, చల్లపల్లి మండ లం నిమ్మగడ్డ ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికు రాలిగా పనిచేస్తూ అనారోగ్యంతో మరణి ంచిన కొప్పుల వెంగమ్మ కుటుంబ సభ్యులను సురేష్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చాలీ చాలని అతి తక్కువ వేతనాలతో సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ కార్మి కులు మరణిస్తే ప్రభు త్వం నుండి ఎలాంటి సాయం అందక పోవటం బాధాకర మని ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన కార్మికులు కుటుం బాలకు న్యాయం జరిగేలా కార్మికులు అందరికీ ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పించా లని, మట్టి ఖర్చులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని అసోసియేషన్ పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, వంట కార్మికుల సంఘ సభ్యులు సమకూర్చిన ఆర్థిక సాయాన్ని వెంగమ్మ కుటుంబ సభ్యులకు అందచేశారు. ప్రధానోపాధ్యాయులు చెన్న కేశవ, వంట కార్మికుల సంఘం మండల అధ్యక్షు రాలు మద్దాల నాగరాణి,కాకి సుకన్య,మాతంగి చిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి, మాగాణి, మినుము, కలుపు యాజమాన్యం పై శిక్షణ

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండలంలోని దాలిపర్రు గ్రామంలో వరి మాగాణి మినుములో కలుపు యాజమాన్యం పై శిక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా సమన్వయకర్త డా. డి. సుధారాణి మినుము లో రెండు, మూడు ఆకుల దశ లోనే కలుపు నివారించుకోవాలి. 20 నుంచి 25 రోజుల దశలో ఇమాజితాపైర్ మార్కెట్లో పర్స్యూట్ 200 గ్రాములు, 200 లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి. మినుము పంటలో బంగారు తీగ కలుపు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి మాట్లాడుతూ గడ్డి జాతి, వెడల్పాకులు ఉండే కలుపు మొక్కలు నివారించాలి అంటే ఫ్యూజి ఫ్లెక్స్ 400 మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. బంగారు తీగను నివారించాలంటే వరి పనలు తీసిన వెంటనే పెండిమిథాలిన్ ఒక లీటరు 20 కిలోల పొడి ఇసుకతో కలుపుకొని వెదజల్లుకోవాలి. ఇది వేసిన వెంటనే 200 లీటర్ల నీళ్లు పిచికారీ చేయాలి. అలానే వేసవి దుక్కులు చేసుకోవాలి. బంగారు తీగ పుష్పించే దశ వరకు ఉంచకూడదు విత్తనము రాకముందే దీనిని నివారించుకోవాలన్నారు. రైతులు, వి ఏ ఏ సత్యదేవ్ పాల్గొన్నారు. అలానే తాడేపల్లి గ్రామములో మినుము పంటపై క్షేత్ర సందర్శన చేశారు. మినుములో కాండం గజ్జి తెగులు బాగా గమనించడంతో రిడోమిల్ గోల్డ్ 300 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

వాలీబాల్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

- సీనియర్ వాలీబాల్ నేషనల్స్‌లో అత్యుత్తమంగా రాణించాలి
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో ఈనెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ జరిగే సీనియర్ నేషనల్స్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఏపీ క్రీడాకారులు తమదైన శైలిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. సీనియర్ నేషనల్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన సీనియర్ వాలీబాల్ మహిళల, పురుషుల జట్లల్లోని క్రీడాకారులను విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా శాప్ ఎండీ పీఎస్ గిరీషా తో కలిసి క్రీడాకారులు, క్రీడాకారిణులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల తర్వాత ఏపీ నుంచి నేషనల్స్ ఆడేందుకు సీనియర్ టీంలను ఎంపిక చేశామని, త్వరలో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ప్రత్యర్థి జట్లలకు ధీటుగా ఆడి ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని విస్తరింప చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కోటేశ్వరరావు, శాప్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికీ సావిత్రిబాబు పూలే కృషి

విశాలాంధ్ర - గుణదల: మహిళలు అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాబు పూలే అని మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షురాలు ఉన్నం జ్ఞానసుందరి అన్నారు.పూలే జయంతి కార్యక్రమం గుణదలోని సమితి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలేను వివాహం చేసుకున్నారని తెలి పారు. భర్త అడుగుజాడలలో ఆమె నడిచారని వివరించారు. విద్యా ప్రాధాన్య తపై స్త్రీ, పురుషులకు వివరించేవారని తెలిపారు.సాంఘిక దురాచారాల నిర్మూళ నకు అపారమైన కృషి చేశారని కొనియాడారు. స్త్రీ హక్కుల కోసం మహిళా సేవా మండలి ద్వారా ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సమితి సభ్యులు పోతిన జ్యోతి, ఎల్లిపిల్లి మల్లేశ్వరి, షేక్ షమ్మి, షేక్ ఆయుషు తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ ప్రొవైడర్లకు నైపుణ్య శిక్షణకు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలో వివిధ సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ యూసీడీ పీఓ వెంకటనారాయణ తెలిపారు. స్థానిక గవర్నర్‌పేటలోని ఐవి పాలస్‌లో శుక్రవారం 556 అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషన్లు, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ మరమ్మతులు చేసేవారు, పెయింటర్, బ్యూటీషియన్(స్త్రీ, పురుష) అభ్యర్థులు నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు అందజేయటంతో పాటు సర్టిఫికెట్ ఇచ్చి జీవనోపాధి కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతోమందికి భవిష్యత్తునిస్తాయ న్నారు. ఆయా రంగాల ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకుని వారికి ప్రభుత్వం కల్పించే నైపుణ్య శిక్షణను పొంది మరొకరికి జీవనోపాధి కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు తమ పేర్లు వివరాలతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత, అనుభవం, పాసుబుక్, రేషన్ కార్డు వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు. వీరందరికీ జనవరి 15 నుండి 31 వరకు ఉచితంగా ప్రభుత్వంచే నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు జివిఎస్.సుజాత 8790233881 పి.మంజులదేవి 7780683789 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ యుసిడి విభాగాధికారులు ఫణికుమార్, సుజాత, జగదీశ్వరి పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కృష్ణాజిల్లా, బంటుమిల్లి మండలం, నాగేశ్వరరావు పేట గ్రామానికి చెందిన **కాగిత కృష్ణప్రసాద్, S/o. వెంకట్రావు** అను నేను మా స్వగృహం నుండి నా యొక్క **పాసుపోర్టు నెం: పి 5210253** తీసుకుని ఫోటోస్టాట్ తీయించు నిమిత్తమై బంటుమిల్లి గ్రామానికి వెళుతుండగా దారిలో ఎక్కడో జారిపడి పోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రసునకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

అడ్రస్ : కాగిత కృష్ణప్రసాద్, S/o. వెంకట్రావు, నాగేశ్వరరావు పేట, బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా. సెల్ నెం : 9490909111

విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పురుగుల మందు తాగి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన శుక్రవారం భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విద్యాధరపురం సితారసెంటర్‌కు చెందిన కళ్యాణ్(21) ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 28వతేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన అన్నయ్యకు పురుగుల మందు తాగిన విషయం చెప్పడంతో వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర పెదపారుపూడి : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండలంలోని గురువిందగుంట గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఆ మహా నాయకురాలుని స్మరించుకున్నట్లు ఆ గ్రామ అంగనవాడి కార్యకర్త దానం అన్నపూర్ణ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఉపాధ్యాయులు బి వనజ, ఏ మహేష్, గ్రామస్తులు మెడ బలిమి గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే యువ కెరటాలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్ లో శుక్ర వారం నుండి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న యువ కెరటాలు కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నాట్యాచార్యులు డా. చింత రవి బాలకృష్ణ టీం కూచిపూడి బృంద నృత్యం, నూజివీడు ట్రిపుల్ ఐటి విద్యార్థులు యోగాతో వందేమాతర నృత్యం ప్రదర్శన జరిగాయి. ఈ ప్రదర్శన అందరిని ఎంతగానో అలరిం చాయి. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహిం చారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని యువతలో దాగిఉన్న స్కిల్స్‌ని వెలికి తీయడానికి యువ కెరటాలు కార్యక్రమం దోహదం చేస్తుందని గత 14 ఏళ్ళుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం స్ఫూర్తిగా తీసుకుం టున్నామన్నారు. 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ టెక్నాలజీ అభివృద్ధికి కృషి చేస్తుండగా, మనవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అహర్ని సలు శ్రమిస్తున్నారని, మెగా పెరెంట్స్ డే నిర్వహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం, రేపటి నుండి జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థు లకు చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడల వంటి కార్యక్ర మాల్లో పాల్గొనేలా చేయడంతో వారిలో స్కిల్స్ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం 20 లక్షల ఉద్యో గాలు కల్పించాలని కృషి చేస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. మచిలీ పట్నంలో ఉన్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని, మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షను నెరవేర్చా లని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు జీవితాలను సర్వనాశనం చేస్తాయని, ఈ అంశంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ 2009 సంవత్సరంలో 500 మందితో ప్రారంభించి న యువకెరటాల కార్యక్రమానికి నేడు 13 వేల మంది విద్యార్థులు విచ్చేసారని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను సమర్థతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందని, విద్యార్థులకు ఆశీస్సులిచ్చారు. కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ మాట్లాడుతూ మంత్రి గార్కి ఇష్టమైన కార్యక్రమం అన్నారు. పాఠశాలల పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా తల్లితండ్రులు, ఉపాధ్యా యులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు కేరీర్ పరంగా ఏ కోర్సు చదవలనేది గైడ్ చేస్తామన్నారు. స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ మాట్లాడుతూ యువత చదువుతో పాటు ఆటవిడుపుగా పాఠ్యేతర కార్యక్రమాల్లో పాల్గొనాలని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. గురువులను, తల్లితండ్రులను గౌరవించాలని అన్నారు. ప్రముఖ గజల్ శ్రీనివాస్ మంచి గజల్స్ ఆలపించారు. యువ కెరటాలలో పాల్గొనటం సంతోషంగా ఉందని, యువతకు దశ దిశ నిర్దేశం చేసి వారిలో స్ఫూర్తి నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. జిల్లా మత్స్య శాఖ వివిధ రకాల చేపలతో ఎక్వేరియం, సమగ్ర శిక్ష విద్యాశాఖ, ఐసిడిఎస్, మెప్మా, జలవనరుల శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉచితంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది. స్థానిక డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ షో, జన విజ్ఞాన వేదిక సైన్స్ షో ఏర్పాటు చేశాయి, మెప్మా పిడి పి. సాయి బాబు, డిఈఓ పివి. రామారావు, ఎంఈఓ దుర్గా ప్రసాద్‌లు కార్యక్రమాల సమన్వయం చూసారు. కార్యక్ర మంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీ చంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, లంకె. నారాయణ ప్రసాద్; గోపు సత్యన్నారా యణ, ఇలియాస్ పాషా, తలారి సోమశేఖర్, మాదివాడ రాము, బత్తిన దాసు, కొల్లు ఫౌండేషన్ ప్రతినిదులు కొల్లు పునీత్ చంద్ర, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత

యువతలో నూతన ఉత్తేజం కలిగించేందరుకు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు యువ కెరటాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వివేకానందుని జన్మదినం జనవరి 12న యువజన దినో త్సవంగా జరుపుకుంటున్నామని, యువతలో నూతన ఉత్తేజం కల్పించాలని 2014 నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తెలిపారు. మొదటి రోజున పాఠశాల విద్యార్థులకు, రెండోరోజు కళాశాల విద్యార్థులకు అనేక ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మచిలీ పట్నం కేవలం బందరు లడ్డుకే ప్రసిద్ధి కాదని, ఏ రంగంలోనైనా ముందుంటుందని నిరూపించా లని విద్యార్థులకు సూచించారు. ప్రపంచ చెస్ చాంపియన్ హంపి, నైనా జెస్వాల్ వంటి ప్రసిద్ధ క్రీడాకారులు యువతలో స్ఫూర్తి నింపిన విషయం మంత్రి గుర్తు చేసారు. ఏపికి అత్యధిక ఒలంపిక్ పథకాలు తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పాల్గొని యువతలో స్ఫూర్తి నింపిన పోలెండ్ దేశానికి చెందిన టైకా&ండో వరల్డ్ ర్యాంకర్, రెండుసార్లు ఒలంపియన్ అయిన పెట్రిసియ మరియు ఇండియా టీక్వాండో ఓపెన్ వరల్డ్ కప్ చాంపియన్ టీక్వాండో ఇండియన్ నేషనల్ టీం, వరల్డ్ టీక్వాండో గ్రాండ్ స్లాంకీ ఆవిలిపై అయిన మొదటి భారతీయుడు శివమ్ త్యాగీలను మంత్రి శాలువ, మోమెంటోలతో సత్కరించారు.

చంద్రశేఖర్ భౌతికాయానికి నివాళులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలో జరుగుతున్న పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్‌లో పరుగు పందెంలో అస్వస్థకు గురై ఆసు పత్రిలో చికిత్స పొందుతూ గురు వారం మరణించిన ధారావత్ చంద్రశేఖర్ (25) కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకరన్ నాయక్ అన్నారు. శుక్రవారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసు పత్రిలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయం కింద గిరిజన, పోలీస్ శాఖల తరుపున రూ. 25 వేలు చొప్పున 50 వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. మచిలీ పట్నం నుంచి మృతుని స్వగ్రామానికి భౌతికాయాన్ని తరలించేందుకు అంబు లెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ఏ.కొండూరు మండ లం జీలకొండ గ్రామానికి చెందిన రావత్ చంద్రశేఖర్ మరణం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఎంతో భవిష్యత్తు ఉన్న ఆయువకుడు మరణిం చడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభు త్వం, ఎస్సీ కమిషన్ బాధిత కుటుం బానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఆకుటుంబానికి తగిన న్యాయం జరిగేలా ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. బందర్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు భుక్యా సమీర్ నాయక్, గిరిజన సంఘాల ఆయనతో పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో నిరుపయోగంగా ఉన్న బొలెరో, అంబాసిడర్, జీప్ మహేంద్ర వంటి 12 నాలుగు చక్రాల వాహనాలనుఈ నెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో బహిరంగ వేలం వేయడం జరుగుతుం దన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ. 10వేలు డిపాజిట్ చెల్లించవలసి ఉంటు ందన్నారు. ఇతర వివరాలకు పరిపాలనాధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం మచిలీపట్నంలోను, మొబైల్ నెంబరు 9849903967 ను సంప్రదించగలరని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడ రైల్వే డివిజన్‌కు ఓవరాల్ 'ఎఫిషియెన్సీ షీల్డ్'

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : అత్యు త్తమ పనితీరు కనపరిచినందుకు విశిష్ట రైలు సేవా పురస్కార్-2024లో జనరల్ మేనేజర్స్ ఓవరాల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లో విజయవాడ డివిజన్ విజేతగా నిలిచింది.విజయవాడ డివిజన్ ఓవరాల్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ 'ఎఫిషియెన్సీ షీల్డ్ ను సికింద్రాబాద్ డివిజన్‌తో సంయుక్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు పొందింది.అంతే కాకుండా డివిజన్‌లో అత్యుత్తమ సేవలు అందించిన పలు విభాగాల్లో 36 షీల్డ్‌లలో 12 ఎఫిషియెన్సీ షీల్డ్ కైవసం చేసుకుంది. అలాగే 7 డివిజనల్ అధికారు,11 మంది ఉద్యోగులు జనరల్ మేనేజర్ స్థాయిలో అందించబడిన విశిష్ట రైలు సేవా పురస్కార్-2024ని పొందారు.శుక్రవారం సికింద్రాబాద్‌లో 69వ రైల్వే వీక్ జోనల్ ఫంక్షన్ సందర్భంగా వీటిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అవార్డు గ్రహీతలకు అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ట రైలు సేవా పురస్కారం, సమర్థత షీల్డ్‌లకు ఎంపికైన అధికారులు,సిబ్బందిని అభినందించటంతో వారి ప్రశంసనీయమైన పనితీరును కొనియాడారు.అనంతరం డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఎ పాటిల్ మాట్లాడుతూ 2023-2024 సంవత్సరంలో 36.63 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.4057.01 కోట్లు ఆదాయంతో వచ్చింద న్నారు. అధికారులు, సిబ్బంది అత్యుత్తమ పనితీరు ప్రదర్శించటంతో జనరల్ మేనేజర్ యొక్క ఓవ రాల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు విజయవాడ డివిజన్‌లోని సిబ్బంది మొత్తం 12 షీల్డ్‌లను సాధించారని ఆయన అన్నారు.డివిజన్‌లోని టీమ్‌స్పిరిట్‌కు ఈ షీల్డ్‌ను అంకితమిచ్చారు. డివిజన్‌లో ఓవరాల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లో 12 వచ్చాయి. అందులో ఫైనాన్స్,ఎలక్ట్రికల్ జనరల్ సర్వీస్,సివిల్ ఇంజనీ రింగ్, ఎన్విరాన్‌మెంటల్& హౌస్ కీపింగ్, మెడికల్, వంతెనల విభాగం, లోడింగ్, ఆపరేటింగ్, రాజభాష,బెస్ట్ మెయింటెయిన్స్ యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్‌లకు షీల్డ్ అందుకున్నారు. సీనియర్ డిసీఎం వావిలపల్లి రాంబాబు ,సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల, సీనియర్ డిఈఎన్(కో-ఆర్డినేషన్) వరుణ్ బాబు,ఇతర బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే నూతన
టైమ్ టేబుల్‌లో మార్పు

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వే నూతన పబ్లిక్ టైమ్ టేబుల్ జనవరి1 నుండి అమలులోకి తీసుకువచ్చింది. రైలు సమయాల్లో మార్పు ఈనెల1 నుండి అమల్లోకి రావటం వలన ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు నూతన సమయాలను తెలుసుకుని ప్రయాణించవలసి ఉంటుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. రైళ్లకు సంబంధించిన సమాచారం, సంబంధిత స్టేషన్లలో సమయాల్లో మార్పులను ఐ.ఆర్.సి.టి.సి వెబ్‌సైట్ (www.irctc.co.in)ను నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్ (ఎన్.టి.ఈ.ఎస్)ను సందర్శించడం ద్వారా సంబంధిత రైల్వే స్టేషన్లలోని స్టేషన్ మేనేజర్/ విచారణ కేంద్రాన్ని సంప్రదించడం ద్వారా పొందవచ్చునని తెలియజేశారు.అలాగే విజయవాడ మీదుగా పలు రైళ్ల నెంబర్లు మార్పు చేశారు. గతంలో ప్రత్యేక రైళ్లగా వెళ్ళే వాటికి నెంబర్లు కేటాయించారు. పలు రైళ్లను బయలుదేరే సమయాలను మార్పు చేశారు.విజయవాడ నుండి విశాఖపట్నం వెళ్ళు రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ గతంలో ఉదయం 6.15 గంటలకు బయలుదేరేది దానిని పావుగంట ముందుగానే 6 గంటలకే బయలుదేరుతుంది. ప్రయాణికులు తప్పనిసరిగా రైళ్ల వివరాలను తెలుసుకుని ప్రయాణిస్తే ఎటువంటి ఇబ్బందులు పడవలసి పని ఉండదు అని తెలిపారు.

సావిత్రీబాయికి భారతరత్న ఇవ్వాలి

- రామచంద్ర యాదవ్ డిమాండ్, కేంద్రానికి లేఖ రాస్తానని వెల్లడి
- ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం
- ముఖ్య అతిథిగా మార్గనిర్దేశం చేసిన హాస్య నటుడు బ్రహ్మానందం
- మహిళలకు స్ఫూర్తి సందేశం నింపిన రేణు దేశాయ్

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. ఆడ పిల్లల చదువుల కోసం, సమ న్యాయం కోసం, మహిళా హక్కుల కోసం జీవితాంతం పోరాడిన "సావిత్రీ బాయి పూలే" జీవితం స్ఫూర్తిదాయకం అని వక్తలు కొనియాడారు.. ఆమె జీవిత పాఠాలను ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు తమకు ఆపాదించు కుని భావితరాలకు ఉత్తమ పౌరులను అందించా లని పిలుపునిచ్చారు.. "సావిత్రీబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలోని లెమన్ ట్రీ హోటల్ లో వేడుకలు నిర్వహించారు.. పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రముఖ సినీ నటుడు, పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం.., ప్రముఖ నటి, సామాజిక సేవకు రాలు రేణు దేశాయ్.., జాతీయ బీసీ ప్రముఖులు, ఢిల్లి విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సూరజ్ మండల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వక్తలు కీలక సందేశం ఇచ్చారు.. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 125 మంది మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి పార్టీ తరపున అవార్డులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక అందించారు..!

పూలే గారికి భారతరత్న ఇవ్వాలి: ఆర్సీవై!

దేశంలోని మహిళల కోసం, పేదల కోసం, ఆడపిల్లల చదువుల కోసం జీవితాన్ని ధారపోసిన సావిత్రిబాయి పూలే గారికి భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు.. ఈ మేరకు తాను కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాకి పార్టీ తరపున తాను లేఖ రాస్తానని తెలియజేసారు.. ఆడపిల్లలు బయటకు వస్తేనే తప్పు అనుకునే దశలో పూలే ఇంట్లో భర్త సాయంతో చదువుకుని.. తను దేశంలోనీ మహిళా విద్యకు ఆరంభ జ్యోతి వెలిగించారన్నారు.. ఆమె చదువు కుని, నేర్చుకుని.. కోట్లాది మందికి స్ఫూర్తి పాఠంగా నిలిచారని తెలిపారు.. 1948లో ఆడపిల్లల కోసం ఒక పాఠశాలను స్థాపించి.. అనతికాలంలో 20 విద్యాలయాలు నెలకొల్పిన పూలే దంపతుల సేవలు ఎంత చెప్పుకున్నా తక్కువేనని ఆయన అన్నారు.. 1890 వ దశకంలో దేశాన్ని వణికిస్తున్న ప్లేగు వ్యాధి గ్రస్తులకు సేవ చేస్తూ.. ఆమె కూడా అదే వ్యాధి బారిన పడి మరణించారంటే.. ఆమె సమాజ సేవ, దేశ సేవ, మహిళా చదువులు, ఆడపిల్లల హక్కుల కోసం ఎంతగా పాటు పడ్డారో అర్థం చేసుకోవచ్చని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తే బాగుం టుందని.., ఉపాధ్యాయులకు స్ఫూర్తితో పాటు, సావిత్రిబాయి సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకి ఉందన్నారు.. బీసీ యువజన పార్టీ తరపున ఏటా ఇంకా ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు..!

విలువైన విషయాలు పంచుకున్న బ్రహ్మానందం!

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ నటులు, పద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ.. స్త్రీ చదువుకుంటే సమాజాన్ని, దేశాన్ని జయించగలరని అన్నారు. దశాబ్దాల కిందట ఉన్న సాంఘిక దురాచారాలు ఇప్పటికీ అక్కడక్కడ కొనసాగుతున్నాయి. అవి పోవాలంటే స్త్రీలు పూర్తిస్థాయిలో చదువు కోవాలని పేర్కొన్నారు.. గురజాడ అప్పారావు రచన కన్యాశుల్కంలో కొన్ని విలువైన అంశాలను పంచుకున్నారు. సావిత్రీ బాయి పూలే జీవితాన్ని ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు ఆదర్శంగా తీసుకుని వృత్తిలో రాణించాలని వివరించారు.పాల్గొన్నందుకు తనకు సంతోషంగా ఉందనీ, కార్యక్రమం నిర్వహించిన రామచంద్ర యాదవ్ గారిని అభినందించారు. ఆయన గొప్పవాడు అనేకంటే ధన్యుడు, ధన్యజీవి అని పేర్కొన్నారు..!

ఆ ప్రాంతంలో జన్మించడం నా సుకృతం: రేణు దేశాయ్!

సావిత్రిబాయి పూలే జన్మించిన ప్రాంతంలోనే తను జన్మించడం తన పూర్వ జన్మ సుకృతమని, ఎంతో గర్వంగా ఉంటుందని సినీ నటి, సామాజిక సేవకురాలు రేణు దేశాయ్ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. చిన్న నాటి నుండి సావిత్రీ బాయి కథలు వింటూ, చదువుతూ పెరిగాం.. ఇప్పుడు ఆమె గురించి నిర్వహిస్తున్న కార్యక్రమంలో అతిథిగా పాల్గొని మాట్లాడడం ఆనందంగా ఉంది.. ఆమె సేవలు దేశంలో ఎన్నేళ్లయినా చెరిగిపోవు, చెదిరిపోవు.. ఆడపిల్లలు చదువు కోసం ఆ నాడు ఆమె పోరాడకపోతే.., ముందడుగు వేయకపోతే మనం ఎక్కడ ఉండేవాళ్లమో..!? ఇటువంటి ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం నిర్వహించిన రామచంద్ర యాదవ్ గారికి కృతజ్ఞతలు.. ఆయన సేవలు నేను చాలా విన్నాను.. గత ఏడేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, అనేక సామాజిక సేవా కార్యక్రమాలను స్వయానా నిర్వహించడం, రాజకీయాలకు అతీతంగా బాధ్యత తీసుకుని ఇటువంటి ఉత్తమ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని రేణుదేశాయ్ పేర్కొన్నారు..!!

ఆద్యంతం అలరించిన కార్యక్రమం..!!

మహిళా ఉపాధ్యాయులకు ఇలా అవార్డులు ఇవ్వడం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం అరు దైన సందర్భం. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలు మూలల నుండి భారీ స్థాయిలో ఉపాధ్యా యులు, వారి కుటుంబ సభ్యులు హాజరవ్వడంతో కార్యక్రమం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా సాగింది.. మహిళా ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ తరపున ప్రత్యేకంగా తయారు చేయించిన మెమొంటో సహా, పురస్కార ప్రశంసా పత్రం, బ్యాగు, పెన్ను తదితర కిట్టును అందించారు. బీసీవై పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడలకు ఆంధ్రా వేదిక

- ప్రపంచ తైక్వాండో అథ్లెట్స్‌తో శాప్ ఛైర్మన్ రవినాయుడు
- ఏపీలో తైక్వాండో అభివృద్ధి దిశగా చర్చ
- అంతర్జాతీయస్థాయి క్రీడా ప్రమాణాలు కల్పించాలి
- క్రీడలు, క్రీడాకారుల దత్తతతో క్రీడాభివృద్ధి
- దాతలు ముందుకురావాలని పిలుపు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : అంతర్జాతీయ క్రీడలకు ఆంధ్రప్రదేశ్‌ను వేదికగా తయారు చేయాలని, ఏపీ క్రీడాకారులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులు కల్పించడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ లోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్‌తో అంతర్జాతీయ తైక్వాండో అథ్లెట్స్ (పోలాండ్, ఇండియా), టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్లు, స్పోర్ట్స్ పర్సన్లు, స్పోర్ట్స్ సైంటిస్టులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో తైక్వాండో అభివృద్ధి, తైక్వాండోకు సంబంధించి కల్పించాల్సిన వసతులు, అంతర్జాతీయస్థాయి ప్రమాణాలపై శాప్ ఛైర్మన్‌తో వారు చర్చించారు. ముందుగా వరల్డ్ తైక్వాండో ఛాంపియన్, డబ్ల్యుసీపీటీ డైరెక్టర్ పెట్రిసియా(పోలాండ్), తైక్వాండో ఓపెన్ వరల్డ్ కప్ ఛాంపియన్, డబ్ల్యుసీపీటీ డైరెక్టర్ శివమ్ త్యాగీ(ఇండియా) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తైక్వాండోను విస్తృతం చేయాలని, దానికి కావాల్సిన పూర్తి సహకారాన్ని అంతర్జాతీయ తైక్వాండో అసోసియేషన్ నుంచి అందిస్తామని వివరించారు. **ఎన్ఆర్ఐలు ముందుకురావాలి..** ఏపీలోని క్రీడలు, క్రీడాకారులను దత్తత తీసుకునే విధంగా ఎన్ఆర్ఐలను ప్రోత్సహించాలని టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ రాజశేఖర్‌కు శాప్ ఛైర్మన్ రవినాయుడు విజ్ఞప్తి చేశారు. ఎన్ఆర్ఐలు ముందుకొచ్చి క్రీడలను ప్రోత్సహిస్తే క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యపడతాయని, అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయగలమని వివరించారు. మెరుగైన క్రీడా సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

కబడ్డీ క్రీడాకారులకు కిట్లు అందజేత..

ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగే 50వ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఏపీ క్రీడాకారులు అత్యధిక పతకాలు సాధించాలని, పోటీల్లో అత్యుత్తమంగా రాణించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ జూనియర్ కబడ్డీ జట్లకు శాప్ కార్యాలయంలో శుక్రవారం స్పోర్ట్స్ కిట్లను ఆయన అందజేశారు. కబడ్డీ నేషనల్స్‌లో ఏపీ క్రీడాకారులు తమ సత్తాను చూపించాలని, పతకాల బాట పట్టాలని ఆయన ప్రోత్సహించారు.

స్పోర్ట్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..

విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడుని ఆంధ్రప్రదేశ్ డెఫ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా డెఫ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

బిగ్ టీవీ డేస్' ప్రకటించిన సామ్‌సంగ్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, నూతన సంవత్సరం, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ 'బిగ్ టీవీ డేస్' ఆఫర్ ను తీసుకు వచ్చింది. నియో క్యూఎల్ఈడీ 8కె, ఓఎల్ఈడీ, 4కె యుహెచ్డీ టీవీ మోడల్‌లతో సహా దాని ప్రీమియం బిగ్-స్క్రీన్ టీవీలపై ఆకర్షణీయమైన డీల్‌లను అందిస్తోంది. ఈ ఆఫర్ జనవరి 3 నుండి జనవరి 31 వరకు అందు బాటులో ఉంటుంది. వినియోగదారులు రూ. 2,04,990 విలువైన ఉచిత సామ్ సంగ్ టివిలు, ఎంపిక చేసిన కొనుగోళ్లతో గరిష్టంగా రూ. 99,990 విలువైన సౌండ్‌బార్‌లతో సహా అద్భుతమైన ఆఫర్‌ల నుండి ప్రయోజనం పొందవచ్చు. కస్టమర్‌లు గరిష్టంగా 20 శాతం క్యాష్‌బ్యాక్, జీరో డౌన్ పేమెంట్, గరిష్టంగా 30నెలల కాలవ్యవధితో ఈఎంఐ అవకాశాలను పొందవచ్చు.

బాలుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పదవ తరగతి చదువుతున్న బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన శుక్రవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మాచవరంకు చెందిన బాలుడు చట్టుగుంటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. నాలుగు రోజుల నుంచి స్కూల్‌కు వెళకపోవడంతో తల్లి మందలించి స్కూల్‌కు పంపించింది. స్కూల్ అనంతరం ట్యూషన్‌కు వెళ్లి రాత్రి 8:30 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన తల్లి చూసి వెంటనే కిందకు దింపి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మహిళా న్యాయవాది పై దాడి ?

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: మహిళా న్యాయవాది పై దాడి జరిగింది. ఈఘటన శుక్రవారం విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొత్తపేట బంకా కామరాజువీధికి చెందిన బాయన వెంకట రమణి న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఈనెల 2వతేదీన ఆమె ఇంటి ముందు ఫోన్ మాట్లాడుతుండంగా గుర్తుతెలియని యువకుడు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి పరిపోయిందుకు ప్రయత్నం చేశాడు. స్థానికులు వెంటనే అతనిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దాడికి పాల్పడిన ఘటన పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అదే ప్రాంతానికి చెందిన యువకుడిగా పోలీసులు గుర్తించారు. రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దంపతులకు, కళాకారులకు విజయశ్రీ సత్కారం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయ కళా వేదికపై పలు రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న దాదాపు 80 మంది ప్రముఖులకు సత్కారం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు నరసింహారావు తన తల్లి ధనలక్ష్మిని స్మరించుకుంటూ ఆమె వర్ధంతి సందర్భంగా, సంస్థ దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 11 మంది దంపతులకు సత్కారం, 11 మంది నిరుపేద మహిళలకు, కళాకారులకు చీర, జాకెట్టు ప్రదానం, 25 మంది సంగీత, నృత్య, రంగస్థల కళాకారులకు సన్మానం, 30 మంది పలు రంగాల ప్రముఖులకు 2025 మెడల్‌తో పురస్కారములు ఆహూతుల హర్షధ్వానాల మధ్య అందించారు. వేదికపై డేవిడ్ రాజు, సాయిబాబు, పవన్, సుదర్శనరాజు, రవి, సురేష్, ఝాన్సీ, మాధవి తదితరులు పలు చిత్రాలలోని పాటలను హృద్యంగా పాడి శ్రోతల మదినలరించారు. మధురిమ తదితరుల కూచిపూడి, భరతనాట్య, జానపద నృత్య ప్రదర్శ నలు, ఏకపాత్రాభినయ రంగస్థల ప్రదర్శనలు వారి వారి ప్రతిభను కృషిని చాటుకుంటూ కరతాళ ధ్వనుల మధ్య ప్రదర్శిత మయ్యాయి. యాకోబు తదితరులు నిర్వహణ చేశారు.

సావిత్రిబాయ్ పూలే జయంతి

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం పెదపూడి మండలపరిషత్అప్పర్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం మొవ్వ మండల యు.టి.ఎఫ్.శాఖ ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి ఘనంగా నిర్వహించి మహిళా ఉపాధ్యాయులకు మెమెంటోలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల అధ్యక్షులు యం.రవీంద్రబాబు, పాగోలురమేష్ బాబు, శివకుమార్, రవిబాబు, నాగమల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పి.కరుణాకరరెడ్డి, మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ కన్వెన్షన్ రోటా ఫెయిర్ ఎక్స్పో

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : కూటమి ప్రభుత్వం పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనీ, యువ పారిశ్రామిక వేత్తలకు చేయూత అందించాలనే సంకల్పంతో ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. విజయవాడ వేదికగా రోటా ఫెయిర్ ఎక్స్పో 2025 జరగడం సంతోషకరమని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. శుక్రువారం ఉదయం రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్టాల్స్ లో పలు సంస్థలు ప్రదర్శించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని ప్రాంతానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. వ్యాపార లావాదేవీలకు సబంధించిన కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు శూన్యమని విమర్శించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వైసీపీ ప్రభుత్వం మోహం చాటేసిందన్నారు. కాని కూటమి ప్రభుత్వం పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనీ నిర్ణయించిందన్నారు. యువ పారిశ్రామిక వేత్తలకు చేయూత అందించాలనే సంకల్పంతో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు

అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ బాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు రోటా ఫెయిర్ జరగనుందని, సుమారు పదివేల మంది సందర్శకులు ఈ ఫెయిర్ ని సందర్శించే విధంగా ఏర్పాట్లు చేశా మన్నారు. సంక్రాంతి పండుగ షాపింగ్కు రోటా ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నగర ప్రజలు రోటా ఫెయిర్ని సందర్శించాలని ఆయన కోరారు. ఈ పేరు ద్వారా వచ్చే నగదును పోలియో నిర్మూలన కోసం వినియోగిస్తామని ఆయన తెలియజేశారు......

ఈ కార్యక్రమంలో రోటా ఫెయిర్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్లు చిన్నం మధుబాబు,అమూల్య శ్రీనివాస్, క్యానిక్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనంద్ రెడ్డి , రోటరీ క్లబ్ మిడిల్ టౌన్ కార్యదర్శి బత్తుల ప్రతాప్ రెడ్డి, కమిటీ సభ్యులు నాని, అమిత్,ఉదయ్,పోకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్నా నాటికలు

విశాలాంధ్ర-విజయవాడ: నాటక రంగానికి పునర్జీవం చేయాలనే లక్ష్యం, భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడే లక్ష్యంగా అజో - విభో - కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో నాటికల పోటీలు, సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాలు రెండురోజులుగా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుగుతున్నాయి. స్థానిక గవర్నరుపేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఈ నాటిక పోటీలు రెండవ రోజు శుక్రవారం '(అ) సత్యం', అనశ్వరం, 'బ్రహ్మస్వరూపం' నాటిక ప్రదర్శనలు జరిగాయి. అబద్ధమాడితే వచ్చే అనర్థాలే '(అ)సత్యం' ఉదయం నిద్ర లేచిన మొదలు నిద్రకు ఉపక్రమించే వరకూ అనేక పనులు నిర్వహిస్తుంటాం. తెలిసి కొన్నీ, తెలియక కొన్ని, కావాలని చేసేస్తుంటాం. సమాజంలో మంచీ, చెడూ రెండూ ఉంటాయి. నాణేనికి రెండు వైపులా అన్నట్లుగా మనుషుల్లోనూ మంచివారూ, చెడ్డవారూ ఉంటారు. మంచి, చెడు విచక్షణ ఉండకపోతే సమాజంలో జరిగే అనర్థాలను పట్టిచూపిన నాటిక '(అ)సత్యం'. విశాఖపట్టణానికి చెందిన శ్రీచైతన్య కళా స్రవంతి కళాకారులు ప్రదర్శించారు. మూలకథ సుధా మోదుగు, నాటకీకరణ పిన్నమనేని మృత్యుంజయరావు, దర్శకత్వం పి.బాలాజీనాయక్. "సరిలేరు నీకెవ్వరు" విశిష్ట దళిత సాహిత్య పురస్కార ప్రదానం జరిగింది. డా. కోయి కోటేశ్వరరావును ఈ అవార్డుతో ఘనంగా సత్కరించారు. నోరు అదుపులో లేకపోతే 'అనశ్వరం' నోరు బాగుంటే ఊరు బాగుంటుంది. డాబు, దర్పం, అహంకారాన్ని ప్రదర్శిస్తే ఎవ్వరూ దగ్గరకు రానివ్వరు. అవసరానికి మించి ఏదీ అతిచేయరాదు. అవసరమైనప్పుడు స్పందించటం, సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడటం, చావైనా, రేవైనా తేల్చుకోవటం కూడా ముఖ్యమే. ఇలాంటి విషయాలను పట్టిచూపుతూ సాగిన నాటిక 'అనశ్వరం' ప్రదర్శించారు.. మూలకథ, నాట కీకరణ బర్రె సత్యనారాయణ, దర్శకత్వం డివి. చంద్రశేఖర్. విజయవాడకు చెందిన శ్రీకృష్ణా ఆర్ట్ థియేటర్ వారు ప్రదర్శించారు. ప్రకృతి ప్రకోపిస్తే 'బ్రహ్మ స్వరూపం' ప్రపంచం, మానవత్వంమనిషికి, దైవత్యానికి మధ్య, 'బ్రహ్మస్వరూపం'ను విజయవాడకు చెందిన మైత్రీ కళానిలయం కళాకారులు ప్రదర్శించారు. మనిషి తన స్వార్థం కోసం ప్రకృతి వనరులను నాశనం చేస్తున్నాడు. పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తున్న క్రమంలో మనిషిలో అహాన్ని ధ్వంసం చేసేందుకు దేవుడు విపత్తులు సృష్టిస్తుంటాడు. ఈ క్రమంలో తాము చేసిన తప్పులను తెలుసుకునే ఇతివృత్తంగా సాగిన ఈ నాటిక ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అజో - విభో - కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ), అజో - విభో - కందాళం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.వి. రామానుజాచార్యులు, జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు, తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామ కోటేశ్వరరావు, రంగస్థల ప్రముఖులు, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు, ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి.రంగారెడ్డి, ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ తదితరులు సమన్వయం చేస్తున్నారు. సాహిత్య ప్రముఖులు ఉత్సాహపూరిత వాతావరణంలో పాల్గొంటున్నారు.

రతన్ టాటా దేశానికే గర్వకారణం

విశాలాంధ్ర-విజయవాడ: దేశాభివృద్ధిలో పరిశ్రమలకున్న పాత్రను గుర్తించి, దాన్ని సమాజమూ, ప్రభుత్వం కూడా గుర్తించే స్థితికి చేర్చిన వ్యక్తి రతన్ టాటా అని ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరి రామకృష్ణ అన్నారు. 35వ విజయవాడ పుస్తకమహోత్సవ ప్రాంగణంలో రతన్ టాటా ప్రతిభా వేదికపై శుక్రవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన టాటా ఘనతను వివరించారు. పారిశ్రామికవేత్తలకు కూడా సామాజిక బాధ్యత ఉంటుందనీ, అలా ఉన్నప్పుడు మాత్రమే పరిశ్రమలు దీర్ఘకాలిక విజయాలు సాధిస్తాయనీ టాటా నిరూపించారన్నారు. పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు కె. లక్ష్మయ్య సభకు స్వాగతం పలికారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం పూర్వసంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి, బాలాంత్రపు నాగప్రసూన ప్రతిభా వేదిక మీద నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.

నార్ల చిరంజీవి భావాలు నేటికీ మార్గదర్శకాలు నేటి బాలలే రేపటి బాలలని దాదాపు శతాబ్దం క్రితమే గుర్తించి, వారి హృదయాలను చక్కటి అభివృద్ధికరమైన భావాలతో నింపేందుకు సాహిత్యాన్ని సృష్టించిన సృజనశీలి నార్ల చిరంజీవి అని కవి, విమర్శకుడు సీతారాం అన్నారు. 35 వ విజయవాడ పుస్తక మహోత్సవం రెండవ రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై నిర్వహించిన నార్ల చిరంజీవిగారి శతజయంతి సభలో ఆయన ప్రధానవక్తగా పాల్గొన్నారు. 70యేళ్ల క్రితం నార్ల చిరంజీవి రచించిన తెలుగుపూలు నేటికీ బాలలకూ, బాలలున్న తల్లిదండ్రులకూ ఉపాధ్యాయులకూ చదవవలసిన పుస్తకం అన్నారు. అయితే తెలుగు సాహిత్యానికీ, తెలుగుజాతికీ నార్ల చిరంజీవి చేసిన సేవ బాలసాహిత్యానికి మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన తన రచనల ద్వారా అభ్యుదయ భావాలు, ప్రజాస్వామ్య పరిరక్షణకూ పాటుపడ్డారని చెప్పారు. ఎంతో క్లిష్టమైన సామ్యవాద భావాలను పిల్లలకు కథల ద్వారా నేర్పిన ఘనత నార్లచిరంజీవిదని ఆకాశవాణి పూర్వసంచాలకు ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. వివిధ కథలను ఉదహరిస్తూ హింస లేకుండా సామ్యవాద భావాలను ఎలా సాధించవచ్చో ఆయన సూచించారన్నారు. ఈ సభకు శ్రీశ్రీ పబ్లిషర్స్ అధినేత, సాహితీ మిత్రులు సంస్థ నిర్వాహకులు విశ్వేశ్వరరావు గారు సభలో పాల్గొన్నారు.

35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో రేపటి కార్యక్రమాలు రామోజీరావురావు సాహిత్యవేదికపై కార్యక్రమాలు

జనవరి4 వ తేదీ శనివారం సాయంత్రం

6గం టలకు: ఎమ్మెస్కో పబ్లిషర్స్ వారి 'మన ఫస్ట్ రీల్'ఆవిష్కరణ సభ ముఖ్యఅతిథి: ప్రముఖ సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ. రచయిత: జయదేవ్ పాల్గొంటారు

సాయంత్రం 7 గంటలకు: శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవ సభ. ముఖ్యఅతిథి ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్. రతన్ టాటా ప్రతిభా వేదికపై బాలల కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల నుండి 7-30 గంటల వరకు - మిమిక్రీ తో కథ చెప్పడం.

మినుము పంటలో సస్యరక్షణ కీలకం

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు డా. సుధా రాణి, డా. రేవతి స్థానిక మండలం లోని పుచ్చగడ్డ, రామనగరం గ్రామాలలో మినుము పంటను పరిశీలించారు. మినుము పంటలో పొగాకు లద్దె పురుగు ఉధృతి అధికమిస్తుందని దీని నివారణకు వేప సంబంధిత మందులను (1500 పి పిఎం) ఎకరానికి ఒక లీటరు చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధృత్తి తగ్గించుకోవచ్చున్నారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు స్పైనోసాడ్ 60 మి. లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి. లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. మినుము పంటను కాండం గజ్జి తెగులు ఆశించి నష్టపరుస్తుందని, మొక్కలు వడలి చనిపోతున్నాయన్నారు. దీని నివారణకు రిడోమిల్ గోల్డ్ 300 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 300 మీ.లీ ఎకరానికి చొప్పున నేల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుబ్రహ్మణ్యేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిభాయి పూలేకు ఘన నివాళు

విశాలాంధ్ర - చల్లపల్లి : చదువుల తల్లి సావిత్రిభాయి పూలేకు చల్లపల్లిలో ఘన నివాళులర్పించారు. సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి, దేశంలో తొలి ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే 193వ జయంతి స్థానిక సీఆర్ ట్రస్ట్ లో జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్ఓ సీసీ తూము వెంకటేశ్వర రావు, బ్రాహ్మణ సంఘ నేత కామరాజుగడ్డ మోహన్, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, నవ్యాంధ్ర ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాస్, విశ్రాంత ఫోర్ మెన్ ఉప్పాల సాంబశివరావు, బీసీ సంఘ నేతలు కేశనకుర్తి శరత్ బాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, దళిత సంఘ నేతలు బత్తుల ప్రసాద్, చిర్ల కిషోర్, ఏఐవైఎఫ్ నేత సిద్ధాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.